# అభివృద్ధికి చిరునామా సీఎం కేసీఆర్

- దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాల అమలు
- గతంలో గ్రామాలు ఎట్లుండే.. నేడు ఎట్లున్నయ్
- కాంగ్రెస్, బీజేపీ నాయకులకు ప్రజా సమస్యలు పట్టవు
- మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి
- బీఆర్ఎస్ భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి
- భువనగిరి మండలంలో ఎన్నికల ప్రచారం

వడాయిగూడెంలో ప్రచారంలో భాగంగా జట్కా నడుపుతున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

భువనగిరి కలెక్టరేట్, నవంబర్ 14 : బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలకు ప్రజలు జేజేలు పలుకుతున్నారు.. మంగళవారం మండలంలోని బస్వాపురం, ముత్తిరెడ్డిగూడెం, గంగసానిపల్లి, వడాయిగూడెం, జమ్మాపురం, కేసారం, బాలంపల్లి, కూనూరు, చందుపట్ల, చీమలకొండూరు, ముస్త్యాలపల్లి, వీరవెల్లి గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డికి ప్రజలు ఘన స్వాగతం పలికారు. మహిళలు హరతులిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ అంటేనే అభివృద్ధికి చిరునామా అని, అభివృద్ధిలో ఎక్కడా తగ్గే ప్రసక్తే లేదన్నారు. ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకునడిపించేందుకు ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలకు రూపకల్పన చేసిందన్నారు. గతంలో గ్రామాలు ఎట్లుండెనో.. నేడు ఎలా అభివృద్ధి చెందాయో ప్రజలు ఆలోచన చేయాలని కోరారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలకు రూపకల్పన చేసి వాటిని అమలు చేస్తున్న గొప్ప నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని కొనియాడారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకులది పదవుల కోసం ఆరాటం తప్ప.. ప్రజల సమస్యలు పట్టవని విమర్శించారు. భువనగిరి నియోజకవర్గం సమగ్రాభివృద్ధి కోసం ఎంతో కృషి చేశానని, మూడోసారి ఆవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్‌గౌడ్, రైతు బంధు సమితి జిల్లా కన్వీనర్ కొలుపుల అమరేందర్, ఎంపీపీ నరాల నిర్మలావెంకటస్వామి, జడ్పీటీసీ సభ్యుడు సుబ్బూరు బీరుమల్లయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర్‌రెడ్డి, రైతు బంధు సమితి మండల కన్వీనర్ కంచి మల్లయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జనగాం పాండు, నీల ఓంప్రకాశ్‌గౌడ్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు అతికం లక్ష్మీనారాయణగౌడ్, ఎడ్ల సత్తిరెడ్డి, ఏనుగు సంజీవరెడ్డి, బల్గూరి మధుసూదన్ రెడ్డి, కేశవపట్నం రమేశ్, జక్క రాఘవేందర్‌రెడ్డి, అబ్బగాని వెంకట్‌గౌడ్, ర్యాకల శ్రీనివాస్, గుండు ముత్తయ్యగౌడ్, గోద శ్రీనివాస్‌గౌడ్, కస్తూరి పాండు, జడల యశీల్‌గౌడ్, సామల వెంకటేశ్, చిందం మల్లికార్జున్, నాయకులు పాల్గొన్నారు.

ముత్తిరెడ్డిగూడెంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రజలు

### బీఆర్ఎస్‌లో చేరికలు

వలిగొండ : మండలంలోని వర్కట్‌పల్లికి చెందిన బంగారి మహేశ్‌కుమార్, గుండు శ్రీను, మీసాల సైదులు, మీసాల గణేశ్, బంగారి వెంకటేశ్, ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన 30 మంది కార్యకర్తలు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సమక్షంలో మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సర్పంచ్ మీసాల శేఖర్, గుండు స్వామి, స్వామి పాల్గొన్నారు.

# మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

భువనగిరి అర్బన్, నవంబర్ 14 : రాష్ట్రంలోని మైనార్టీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. భువనగిరి నియోజకవర్గంలోని మైనార్టీల్లో పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన మైనార్టీ నాయకుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మైనార్టీ గురుకులాలు, స్కూళ్లను ఏర్పాటు చేసి విద్యార్థుల విద్యాకు తోడ్పాటునందించడం జరిగిందన్నారు. మూడోసారి సీఎం అయిన వెంటనే మైనార్టీ బంధు ఇవ్వడానికి కేసీఆర్ సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో మైనార్టీలకు డబుల్ బెడ్రూం ఇండ్లలో 20 శాతం కేటాయిస్తానని చెప్పారు. మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేస్తానని హామీ ఇచ్చారు. భువనగిరి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసే పార్కుకు అబ్దుల్ కలాం ఆజాద్ పేరును పెట్టడం, జమహాల్ దర్గాకు వెళ్లే రోడ్డులో మైనార్టీల కోరిక మేరకు కమాన్‌ను ఏర్పాటు చేస్తానన్నారు. మైనార్టీ కమిటీ ఏర్పాటు కోసం పట్టణ పరిధిలో 500 నుంచి వెయ్యి గజాల స్థలం కేటాయించి, భవన నిర్మాణానికి నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. పట్టణంలో ఈద్గా ఏర్పాటుకు రూ.2 కోట్ల నుంచి రూ.5 కోట్ల వరకు నిధులు కేటాయించి అన్ని వసతులు ఏర్పాటు చేయించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను మరోసారి అవకాశం ఇవ్వాలని కోరారు. అనంతరం మైనార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను సన్మానించారు. సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్‌గౌడ్, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు కొలుపుల అమరేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, బీఆర్ఎస్ మైనార్టీ సెల్ పట్టణాధ్యక్షుడు ఎండీ కాజం అహ్మద్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు ఏవీ కిరణ్‌కుమార్, నాయకులు ఖాజా అజీమోద్దీన్, సయ్యద్ అప్జల్, నిక్కల్ ఇక్బాల్, ఎండీ నయీమ్, ఎండీ మజహార్, ముజీబ్, అమీర్‌అలీ, ఎండీ రహీం, రహేమాన్, ఎండీ జలీల్ పాల్గొన్నారు.

చింతల వెంకటేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన వివిధ పార్టీల నాయకులు

# పైళ్ల శేఖర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి

భువనగిరి కలెక్టరేట్, నవంబర్ 14 : రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు కార్యకర్తలు కృషి చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు 100 మంది బీఆర్ఎస్ యువ నాయకులు వల్లపు విజయ్, దండబోయిన బాలరాజుల ఆధ్వర్యంలో చింతల వెంకటేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో సింగిరెడ్డి సుధామోహన్ రెడ్డి, దేవరాజు శ్రీకాంత్‌రాజు, వళ్లబోజు బ్రహ్మచారి, కందాడి సంతోష్‌రెడ్డి, చుక్కల నరేశ్, కట్కూరి సాయిరామ్, సోమన మహేశ్, గుర్రం నవీన్‌రెడ్డి, తమాల కిరణ్, ఏలుక నవీన్ ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జనగాం పాండు, ప్రధాన కార్యదర్శి నీల ఓంప్రకాశ్‌గౌడ్, సర్పంచ్ చిందం మల్లికార్జున్, ఎంపీటీసీ సామల వెంకటేశ్, జిల్లా నాయకులు గోద శ్రీనివాస్‌గౌడ్, కేశపట్నం రమేశ్, జక్క రాఘవేందర్‌రెడ్డి, ర్యాకల శ్రీనివాస్, విఠల్ రఘురామయ్య, కుతాడి సురేశ్, గ్రామ శాఖ అధ్యక్షులు బొట్టు మల్లేశ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలనలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి కుమార్తె పైళ్ల మన్వితరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పిల్లాయిపల్లిలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ చెందిన బుడిగజంగాలు 70 మందికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

భూదాన్‌పోచంపల్లి : జూలూరులో ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సతీమణి పైళ్ల వనితారెడ్డి

### బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

వలిగొండ, నవంబర్ 14 : మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని గెలిపించాలని బీఆర్ఎస్ శ్రేణులు మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీరాముల నాగరాజు, మామిండ్ల రత్నయ్య, గంగధారి రాములు, పబ్బు వెంకటరమణ, బల్గూరి నరేశ్ రెడ్డి, కొండూరి వెంకటేశం, పోలేపాక సత్యనారాయణ, మన్నెం ప్రకాశ్‌రెడ్డి, మల్లేశం, నాగరాజు, భాస్కర్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పైళ్ల శేఖర్‌రెడ్డి సతీమణి వనితారెడ్డి మండలంలోని జూలూరులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి, సర్పంచ్ యాకరి రేణుకానర్సింగ్‌రావు, ఎంపీటీసీ శంకరమ్మాకిష్టయ్య, ఉప సర్పంచ్ హంస బాలరాజు, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు కాసుల సత్యనారాయణ, గ్రామశాఖ అధ్యక్షుడు వాకిట మాధవరెడ్డి, నాయకులు అయితరాజు భిక్షపతి, దిండు శశాంక్, లక్ష్మణ్, దర్శన్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : ధర్మారెడ్డిపల్లిలో ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి కుమార్తె మన్వితారెడ్డి

వలిగొండలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు